


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

## మేడగది

**మూలవాక్యము : మార్కు 14:15** అతడు సామగ్రితో సిద్ధపరచబడిన గొప్ప మేడగది మీకు చూపించును; అక్కడ మన కొరకు సిద్ధపరచుడని చెప్పి తన శిష్యులలో ఇద్దరిని పంపెను.

**ముందుమాట: మేడగది అనునది ఉన్నతమైన ఆత్మీయ అనుభవాలకు సాదృశ్యంగా వున్నది. మేడగది చేరుకోవాలంటే క్రింది గదిని విడిచి ఒక్కో మెట్టు ఎక్కుతూ పైగదికి లేదా మేడగదికి చేరుకోవాలి.**

**క్రింది గది అనునది శరీరసంబంధమైన(భూసంబంధమైన) ఆశలు, ఆశయాలు, కోరికలు, శరీరానుసారమైన మనస్సు, శరీరానుసారమైన జీవితమునకు**

**సాదృశ్యముగా వున్నది. వీటిని విడిచి ఒక్కో మెట్టు ఎక్కి మేడగది అనుభవములోనికి మనము చేరుకోవాలి. అనగా పాపపశ్చాత్తాపము, పరిహారము, క్షమాపణ, బాప్తిస్మము ద్వారా పాపములు కడుగబడుట, పరిశుద్ధాత్మ అభిషేకము, ఆత్మవరములు, యెడతెగని స్తుతి, వాక్యపఠనము, ప్రార్థన, ఉపవాసము, సువార్త ప్రకటన అనే మెట్లు ఎక్కుతూ ఆత్మ సంబంధమైన ఉన్నత అనుభవములోనికి అనగా మేడగది అనుభవములోనికి ఎదగాలి. దేవుడు కూడ తన కొరకు ఆకాశములో మేడగదులు కట్టుకొనుచున్నాడని వాక్యము తెలియజేస్తుంది.**

**దేవుడు ఆకాశములో మేడగదులు కట్టువాడు:**

**ఆమోసు 9:6** ఆకాశమందు తన కొరకై మేడగదులు కట్టుకొనువాడును, ఆకాశమండలమునకు భూమియందు పునాదులు వేయువాడును ఆయనే, సముద్రజలములను పిలిచి వాటిని భూమి మీద ప్రవహింపజేయువాడు ఆయనే; ఆయన పేరు యెహోవా.

**పరిశుద్ధ గ్రంథంలోని మేడగది అనుభవములు మనకు ఏమి నేర్పిస్తున్నాయో గమనిద్దాం**

**1. మేడగది సేవకులకు తగినది:**

**2 రాజులు 4:10** కావున మనము అతనికి గోడ మీద ఒక చిన్న గది కట్టించి, అందులో అతని కొరకు మంచము బల్ల, పీట, దీప స్తంభము నుంచుదుము; అతడు మన యొద్దకు వచ్చునప్పుడెల్ల అందులో బస చేయవచ్చునని చెప్పెను.

**2. ఏకాంత ప్రార్థన అనుభవానికి సాదృశ్యం**

**దాని 6:10** ఇట్టి శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలిసికొనినను అతడు తన యింటికి వెళ్లి, యథాప్రకారము అనుదినము ముమ్మారు మోకాళ్లూని, తన యింటి పై గది కిటికీలు యెరూషలేము తట్టునకు తెరవబడియుండగా తన దేవునికి ప్రార్థన చేయుచు ఆయనను స్తుతించుచు వచ్చెను.

**3. స్తుతికి, ప్రార్థనకు అనుకూలం**

**అ.కా 1:13** వారు పట్టణములో ప్రవేశించి తాము బసచేయుచుండిన మేడగదిలోనికి ఎక్కిపోయిరి. వారెవరనగా పేతురు, యోహాను, యాకోబు, అంద్రెయ, ఫిలిప్పు, తోమా, బర్తొలొమయ, మత్తయి, అల్ఫయి కుమారుడగు యాకోబు జెలోతే (మతాభిమానియను) అనబడిన సీమోను, యాకోబు కుమారుడు(లేక,సహోదరుడగు) యూదా అనువారు.

**4.జీవమును, స్వస్థతలు అక్కడ ఉంటాయి.**

**1 రాజులు 17:19,23** అతడు నీ బిడ్డను నా చేతికిమ్మని చెప్పి, ఆమె కౌగిటిలో నుండి వానిని తీసికొని తానున్న పై అంతస్తు గదిలోనికి పోయి తన మంచము మీద వాని పరుండబెట్టి ఏలీయా ఆ చిన్నవాని తీసికొని గదిలో నుండి దిగి యింట ప్రవేశించి వాని తల్లికి అప్పగించి ఇదిగో నీ కుమారుడు; వాడు బ్రదుకుచున్నాడని చెప్పగా

**అ.కా 9:37,39** ఆ దినములయందామె కాయిలాపడి చనిపోగా, వారు శవమును కడిగి మేడగదిలో పరుండబెట్టిరి. పేతురు లేచి వారితో కూడ వెళ్లి అక్కడ చేరినప్పుడు, వారు మేడగదిలోనికి అతనిని తీసికొని వచ్చిరి; విధవరాండ్రందరు వచ్చి యేడ్చుచు, దొర్కా తమతో కూడ ఉన్నప్పుడు కుట్టిన అంగీలును వస్త్రములును చూపుచు అతని యెదుట నిలిచిరి.

**5. ప్రభువు కోరుకున్నది 1) గాడిద (మత్తయి 21:2) 2) మేడగది**

**లూకా 22:12** అతడు సామగ్రి గల యొక గొప్ప మేడగది మీకు చూపించును; అక్కడ సిద్ధపరచుడని వారితో చెప్పెను.

**6. పస్కా ఆచరించటానికి ప్రత్యేకం: మార్కు 14:15** అతడు సామగ్రితో సిద్ధపరచబడిన గొప్ప మేడగది మీకు చూపించు ను; అక్కడ మన కొరక సిద్ధపరచుడని చెప్పి తన శిష్యులలో ఇద్దరిని పంపెను.

**7. దీప కాంతి చుట్టు ప్రక్కల వెదజల్లునది:అ.కా 20:8** మేము కూడియున్న మేడగదిలో అనేక దీపములుండెను.

మేడగది అనుభవములో అజాగ్రత్తగా వుండుట వలన కలుగు నష్టములు:

**1) మేడగది నుండి క్రింద పడి రోగియై ప్రాణము పోగొట్టుకొన్న రాజు.**

2రాజులు 1:2,16,17: అహజ్యా షోమ్రోనులో నున్న తన మేడగది కిటికీలో నుండి క్రింద పడి రోగియై– మీరు ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్దకు పోయి– ఈ వ్యాధి పోగొట్టుకొని నేను స్వస్థపడుదునో లేదో విచారించుడని దూతలను పంపగా.........అతడు(ఏలియా) వచ్చి రాజును చూచి– విచారణ చేయుటకు ఇశ్రాయేలు వారి మధ్య దేవుడన్నవాడు లేడనుకొని నీవు ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్ద విచారణ చేయుటకై దూతలను పంపితివే: నీవెక్కిన మంచము మీద నుండి దిగి రాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని చెప్పెను. ఏలియా ద్వారా యెహోవా సెలవిచ్చిన మాట ప్రకారము అతడు చనిపోయెను.

**2) మేడగది నుండి క్రింద పడి ప్రాణము పోగొట్టుకొన్న యౌవనస్థుడు:**

అపో 20:9: అప్పుడు ఐతుకు అనునొక యౌవనస్థుడు కిటికీలో కూర్చుండి గాఢనిద్ర పోయి, పౌలు చాలా సేపు ప్రసంగిం చు చుండగా నిద్రాభారము వలన జోగి, మూడవ అంతస్తునుండి క్రిందపడి చనిపోయిన వాడై యెత్తబడెను.

మేడగదిలో అన్యదేవతల బలిపీఠములు వుండకూడదు.

2రాజులు 23:12– మరియు యూదా రాజులు చేయించిన ఆహాజు మేడగదిపైనున్న బలిపీఠములను, యెహోవా మందిరపు రెండు సాలలలో మనష్షే చేయించిన బలిపీఠములను రాజు పడగొట్టించి ఛిన్నాభిన్నములుగా చేయించి ఆ ధూళిని కిద్రోను వాగులో పోయించెను.

## ALERTS:-

**న్యాయము తప్పి మేడ గది కట్టించకూడదు:**

**యిర్మీయా 22:13** నీతి తప్పి తన నగరును స్థాపించువానికి శ్రమ; న్యాయము తప్పి మేడ గదులను కట్టించకొనుచు, జీతమియ్యక తన పొరుగు వాని చేత ఊరకయే కొలువు చేయించుకొనువానికి శ్రమ.

నీకు మేడగది అనుభవముందా ? నీవు ఏ అనుభవాలలో కొనసాగుతున్నావు పరిక్షించుకొనుమని కోరుచున్నాను. ఈ లెంటులో ఈ వాక్యము ధ్యానిస్తున్న వారందరు ఈ మేడగది అనుభవాలలోనికి రావడానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాము చేయును గాక... ఆమెన్.